# పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించాలి



చిగురుమామిడిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్

చిగురుమామిడి, నవంబర్ 25: తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఎంపీపీ కొత్త వినీత కోరారు. శనివారం మండలంలోని చిగురుమామిడి, లంబాడి పల్లె, సుందరగిరి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ఆయనను మూడోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చిగురుమామిడిలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సుందరగిరిలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా, ఆయా కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ రామోజు రజిత, మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణయ్య, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీ సర్పంచ్ వంతడుపుల వెంకటస్వామి, సుందరగిరి ఆలయ చైర్మన్ గందె సంపత్, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, నాగెల్లి సంధ్య, పెసరి రాధ, బండారుపల్లి కరుణ, నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, బండారుపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని అన్ని గ్రామాల్లోనూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

## కెప్టెన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



చిగురుమామిడి: ఉల్లంపల్లిలో కెప్టెన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 25: మండలంలోని రేకొండ, ఉల్లంపల్లి గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పద్మశాలీ, వడ్డెర, రజక తదితర కులస్తులు శుక్రవారం రాత్రి ఆయా గ్రామాల్లో మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. వీరి వెంట సర్పంచ్, ఎంపీటీసీలు మమత, రజిత, సంధ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల వెంకటయ్య, బిల్ల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు రామోజు కృష్ణమాచారి, దుడ్డేల లక్ష్మీనారాయణ, పెసరి రాజేశం, ముప్పిడి రాజిరెడ్డి, కొత్త కైలాసం, మోర రాజేశం, అల్లేపు సంపత్, చాడ వేణుమాధవ్, గడ్డం అనిల్ తదితరులున్నారు.

## కారు గుర్తుకు ఓటేయాలి

కోహెడ, నవంబర్ 25 : మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఇం టింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి నారాయణపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బస్వాపూర్‌లో కొక్కుల సురేశ్, కొక్కుల రమేశ్ ఇంటింటి ప్రచారం చేశారు.



కోహెడలో ప్రచారం చేస్తున్న బండ వెంకటస్వామి

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ వార్డు కౌన్సిలర్

హుస్నాబాద్, నవంబర్ 25 : మున్సిపల్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ మ్యాదరవేని వేణుయాదవ్ శనివారం రాత్రి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వేణుతోపాటు ఆయన అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, గోవిందు రవి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, చిట్టి గోపాల్‌రెడ్డి, దొంతరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేణుయాదవ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



వెన్నెంపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేశ్

సైదాపూర్, నవంబర్25: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్ అన్నారు. మండలకేంద్రంలోని వెన్నెంపల్లిలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముమ్మరంగా ప్రచారం

సైదాపూర్, నవంబర్25: మండలంలోని సర్వాయిపేటతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ముత్యాల గాంధీయాదవ్.. నియోజకవర్గంలో సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరించి, కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల ఐలయ్య, నాయకులు పోలు ప్రవీణ్ కుమార్, మాదం స్వామి, ములుగు సంపత్, మాదం రమేశ్, సర్దార్‌తో పాటు నాయకులు ఉన్నారు.

## ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను వివరించాలి

సైదాపూర్, నవంబర్25: బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, గ్రామగ్రామాన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కార్యకర్తలు ప్రజల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సీఎం కేసీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచాలన్నారు. కార్యక్రమంలో లస్మన్నపల్లి సర్పంచ్ కాయిత రాములు, గౌడ సంఘం జిల్లా నాయకుడు అనగోని వీరన్నగౌడ్, నాయకులు కూతురు విద్యాన్‌రెడ్డి, పైడిపల్లి రవీందర్‌గౌడ్, బోనగిరి అనిల్, వెన్నమల్ల రమేశ్, రఫీ, నిఖిల్, మహేశ్, సురేశ్, వెంకన్న,మారుతితో పాటు నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకోండి

- దళితులంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారు..
- దళితబంధు, 24 గంటల కరెంట్ మీరు పాలించే రాష్ట్రాల్లో చూపిస్తారా..?
- పీవీని అవమానించిన కాంగ్రెస్
- గౌడకులస్తులకు పొన్నం ద్రోహం చేసిండు..
- హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్



హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 25 : దళితులకు న్యాయం చేయని కాంగ్రెస్ నాయకులను దళితవాడలకు రాకుండా అడ్డుకోవాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితబంధును చూపెడుతారా..? 24గంటల కరెంట్ మీ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..? దమ్ముంటే నిరూపించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేక అబద్ధాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులపై ధ్వజమెత్తారు. మీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చూపిస్తే తక్షణమే మా పదవులకు రాజీనామా చేసి, సన్యాసం పుచ్చుకుంటామన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును అవమానించిన విషయాన్ని మరిచిపోయి హుస్నాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆయన గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 55 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పాలనలో దళితులు, పేదలు ఎందుకు అభివృద్ధి చెందలేదనే విషయాన్ని సమాధానం చెప్పాలన్నారు. దేశంలో కుల వివక్షత పెరగకుండా దళితులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దళితబంధును తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గౌడ కులస్తుల గురించి ఎన్నడూ మాట్లాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ తన సామాజిక వర్గం కరీంనగర్‌లో వేలాదిగా ఉన్న హుస్నాబాద్‌కు ఎందుకు వచ్చారో సమాధానం చెప్పాలన్నారు. సైదాపూర్ మండలంలోని సర్వాయిపాపన్న గుట్టను లీజ్‌కు తీసుకున్న విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరిచిపోలేదనే విషయాన్ని పొన్నం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న, వ్యవసాయ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, చౌటపల్లి సర్పంచ్ రమేశ్, పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్ఎస్ దళిత నాయకులు పాల్గొన్నారు.